# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

ఆదివారం, మే 11, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదు

### తేల్చి చెప్పిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

న్యూఢిల్లీ మే 10: ఉగ్రవాదంపై భారత్ వైఖరి మారదని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. భవిష్యత్తులోనూ ఉగ్రవాదంపై దృఢంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన కాల్పుల విరమణను ఆయన ప్రస్తావించారు. అన్ని సైనిక చర్యలను నిలిపివేయడానికి భారత్, పాకిస్థాన్ ఒక అవగాహనకు వచ్చాయని ఎస్ జైశంకర్ తెలిపారు. అలాగే ఉగ్రవాదంపై వైఖరికి భారత్ రాజీపడబోదని అన్నారు. 'భారత్, పాకిస్థాన్ దేశాలు కాల్పుల విమరణ, సైనిక చర్యపై ఒక అవగాహన కుదుర్చుకున్నాయి. అన్ని రూపాలు,

2లో




## పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు

### అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్, మే 10, (వాయిస్ టుడే): భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ దీటుగా స్పందిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. అయితే, భారత సైన్యం ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది. ప్రతీకారంగా భారత దళాలు పాకిస్తాన్‌లోని సైనిక స్థావరంతో పాటు ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌ను ధ్వంసం చేశాయి. పాక్ దాడులపై సైన్యం ఇవాళ ఉదయం మీడియా సమావేశం నిర్వహించింది.కల్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ.. పాక్ సరిహద్దు ప్రాంతాలతో పాటు భారత వైమానిక, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాక్ దాడికి ప్రయత్నించిందని తెలిపారు. శ్రీనగర్, అవంతిపొర, పఠాన్‌కోట్ వైమానిక స్థావరాలపై జరిగిన దాడులను తిప్పికొట్టామని ఆమె స్పష్టం చేశారు. పాక్ యుద్ధ విమానాలు అనేకసార్లు భారత భూభాగంలోకి చొచ్చుకువచ్చాయని.. 24 చోట్ల ఫైటర్ జెట్‌లతో దాడికి ప్రయత్నించాయని ఆమె వెల్లడించారు. అంతేకాకుండా.. పాక్‌పై బాలిస్టిక్ క్షిపణులు కూడా ఉపయోగించినట్లు తెలిపారు.ఇలా పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ.. రాజకీయాలకు అతీతంగా కేంద్రం, సైన్యం చర్యలకు పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయి. నేషన్ ఫస్ట్ నినాదంతో సైన్యానికి అండగా నిలుస్తున్నాయి. తాజాగా.. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ కీలక కామెంట్స్ చేశారు. పాకిస్తాన్ తీరుపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు.



# డ్రోన్లతో మళ్లీ దాడులకు

# తెగబడిన పాక్

## కాల్పుల విరమణ.. గంటల్లోనే పాక్ ఉల్లంఘన

**పోరును వీడేందుకు తొలుత రెండు దేశాల అంగీకారం**

**డీజీఎంవోల స్థాయి చర్చల్లో నిర్ణయం**

**అమెరికా సహా పలు దేశాల దౌత్య యత్నాలు సఫలం**

**రాత్రి పొద్దుపోయాక పరిస్థితిలో కొంత మార్పు**

**పంజాబ్, గుజరాత్, రాజస్థాన్, కశ్మీర్‌లలో బ్లాకౌట్ కొనసాగింపు**

**డ్రోన్లు, క్షిపణుల్ని విజయవంతంగా అడ్డుకున్న మన సైన్యం**

దిల్లీ, శ్రీనగర్, జమ్మూ: భారత్, పాక్ ఉద్రిక్తతలు చల్లారినట్లే చల్లారి మళ్లీ వేడందుకున్నాయి. అమెరికా, మరికొన్ని దేశాల దౌత్యంతో.. రెండుదేశాల అంగీకారంతో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఈ మేరకు 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో) స్థాయిలో రెండు దేశాల అధికారుల మధ్య చర్చలు ఫలించాయి. అయితే కాసేపటికే పాకిస్థాన్ మళ్లీ దాడులకు తెగబడింది. సరిహద్దులోని పలు ప్రాంతాలపైకి డ్రోన్లు ప్రయోగించింది. మన సైన్యం వాటిని సమర్థంగా నిలువరించింది. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రం మిస్రీ.. సాయంత్రం 6 గంటల సమయంలో కాల్పుల విరమణపై ప్రకటన చేశారు. రెండు దేశాలు శాంతికి అంగీకరించాయని అంతకుముందే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం.. భూతల, గగనతల, సాగరజలాల్లో అన్నిరకాల కాల్పులు, సైనిక చర్యలను రెండు దేశాలు నిలిపేస్తాయి. దీనికి పాకిస్థాన్ బేషరతుగా అంగీకరించిందని మిస్రీ తెలిపారు. 'రెండు దేశాల డీజీఎంవోలు శనివారం సాయంత్రం 3.35 గంటల సమయంలో నేరుగా మాట్లాడుకున్నారు. రెండువైపులా అన్నిరకాల సైనిక కార్యకలాపాలను నిలిపేయాలని నిర్ణయించారు.

మళ్లీ వారు 12వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు చర్చలు జరుపుతారు' అని వివరించారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని స్పష్టంచేశారు. ఎలాంటి ముందస్తు, తదుపరి షరతులు లేకుండా, ఇతర అంశాలతో ముడిపెట్టకుండా పాక్ అంగీకారం తెలిపిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. పాక్ విదేశాంగ మంత్రి ఇశాక్ డార్ కూడా కాల్పుల విరమణను ధ్రువీకరించారు. తాము ఎల్లప్పుడూ ఈ ప్రాంతంలో శాంతి, భద్రతను కోరుకుంటామని స్పష్టంచేశారు. కాల్పుల విరమణ అమల్లోకి రాగానే సరిహద్దులోని చాలా ప్రాంతాల్లో బ్లాకౌట్ ఎత్తేశారు.

**కొద్ది గంటల్లోనే మళ్లీ..**

శనివారం రాత్రి మళ్లీ కలకలం రేగింది. జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లు కనిపించాయి. దీంతో గగనతల రక్షణ వ్యవస్థల్ని ఉపయోగించి, వాటిని కూల్చేశారు. శ్రీనగర్‌లో పలుచోట్ల పేలుళ్లు చోటుచేసుకున్నాయి. అఖ్నూర్, పింజార్, బారాముల్లా, అనంతనాగ్, బట్వారాలలో పాక్ డ్రోన్లను సైన్యం కూల్చేసింది. కాల్పులేమీ జరగలేదు. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చాకా శ్రీనగర్‌లో పేలుడు శబ్దాలు వినిపించడంపట్ల ముఖ్యమంత్రి ఒమర్

- మిగతా 2వ పేజీలో



## బ్లాకౌట్ ఎత్తివేత.. మళ్లీ విధింపు

కాల్పుల విరమణ ప్రకటన రాగానే పంజాబ్‌లో బ్లాకౌట్‌ను అధికారులు ఎత్తేశారు. ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించినట్లు వార్తలు రాగానే దానిని తిరిగి విధించారు. గుజరాత్, కశ్మీర్, రాజస్థాన్‌లలో బ్లాకౌట్‌ను కొనసాగిస్తున్నారు. గుజరాత్‌లోని కచ్‌లోనూ డ్రోన్లు కనిపించాయి. కశ్మీర్‌లోని నగ్రోటా వద్ద చొరబాట్లకు జరిగిన యత్నాన్ని కాల్పులతో సైన్యం వమ్ము చేసింది.

### 8 సైనిక స్థావరాల ధ్వంసం

శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకూ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్‌లోని 8 సైనిక స్థావరాలపై భారత్ శనివారం తెల్లవారుజామున విరుచుకుపడింది. రఫీక్, మురీద్, చక్లాలా, రహీంయార్ ఖాన్, సుక్కుర్, చునియన్. పర్సూర్, సియాల్‌కోట్ స్థావరాలపై మన యుద్ధ విమానాలు దాడులు చేశాయి. ఇందులో వైమానిక స్థావరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్ సైట్లు, ఆయుధ నిల్వ కేంద్రాలున్నాయి. కచ్చితమైన లక్ష్యాలతో ఈ దాడులు చేశామని, పౌర నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వెల్లడించారు.

## ఛార్ధామ్ యాత్ర నిలిపివేత



న్యూఢిల్లీ: ఛార్ధామ్ యాత్ర నిలిపివేసారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. యాత్రికుల క్షేమం దృష్ట్యా ఛార్ ధామ్ యాత్రను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పాక్ దాడులు చేసే అవకాశం ఉండడంతో గంగోత్రి, యమునోత్రి, కేదార్ నాథ్, బద్రీనాథ్ ఆలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాది చార్ ధామ్ యాత్ర ఏప్రిల్ 30న ప్రారంభమైంది. బద్రినాత్, కేదార్నాథ్, గంగోత్రి, యమునోత్రిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. హెలికాప్టర్ సేవలను కుడా నిలిపివేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

## తెలంగాణ ప్రభుత్వం 'ఆపరేషన్ చేయూత' ఎఫెక్ట్...

**38 మంది మావోయిస్టుల లొంగుబాటు**

**ఛత్తీస్గఢ్లో వివిధ కేడర్లలో పనిచేసిన సభ్యులు**

**ఈ ఏడాది ఇప్పటివరకు 265 మంది లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడి**

భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ ప్రభుత్వ కల్పిస్తున్న పునరావాస విధానాలు, శాంతియుత జీవనంపై ఆశతో, నిషేధిత సీపీఐ-మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్గఢ్లో వివిధ హెూదాల్లో పనిచేస్తున్న వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ఈ నిర్ణయం

- మిగతా 2వ పేజీలో



## 72వ మిస్ వరల్డ్ పోటీలకు

# ఘనంగా శ్రీకారం

**ప్రపంచవ్యాప్తంగా 110 దేశాల నుంచి హాజరు**

**వేడుకలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**250 మంది కళాకారులతో కనులపండువగా పేరిణి నృత్యం**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మిస్ వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా**

**తెలంగాణ సాంస్కృతిక వైభవం కళ్లకు కట్టేలా ప్రదర్శనలు**

**ర్యాంప్‌పై తళుక్కున మెరిసిన సుందరీమణులు**

అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రపంచ సుందరి పోటీలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మిస్ వరల్డ్ 72వ పోటీల ఆరంభ వేడుకలకు వేదికైంది. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ పోటీలు నిర్వహించడం ఇదే ప్రప్రథమం. వేడుకలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'హైదరాబాద్‌కు స్వాగతం, సుస్వాగతం' అంటూ నిర్వాహకులు అచ్చ తెలుగులో పలకరించారు. రామాచారి శిష్యబృందంలోని 50 మంది గాయనీగాయకులు అందెశ్రీ రచించిన రాష్ట్ర గేయం "జయజయహే తెలంగాణ జననీ జయకేతనం" ఆలపించారు. ప్రారంభ వేడుక తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా సాగింది. ప్రపంచదేశాలకు మన కళల్ని అద్భుతంగా పరిచయం చేసింది.

గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన మిస్‌వరల్డ్ పోటీల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో ఆంత్రప్రెన్యూర్ సుధారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, మిస్‌వరల్డ్ క్రిస్టినా, సీఈవో జూలియా మోర్లే, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్

**రౌండ్ల వారీగా వచ్చిన అందాల భామలు**

తెలంగాణ జానపద నృత్యాలతో నాలుగు ఖండాలకు చెందిన పోటీదారులను పరిచయం చేయడం వీక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చింది. కొమ్ముకోయ కళాకారులు లాటిన్ అమెరికా దేశాల

- మిగతా 2వ పేజీలో




## టపాసులు కాల్చితే జైలుకే...

హైదరాబాద్, మే 10, (వాయిస్ టుడే): హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడంపై పోలీసులు నిషేధం విధించారు. పెళ్లిళ్లు, పండుగలు, షాపుల ప్రారంభోత్సవాలు వంటి ఏ సందర్భంలోనైనా సరే బాణాసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. బాణాసంచా అమ్మేవారికి కూడా హెచ్చరికలు జారీ చేశారు. బాణాసంచా కాల్చితే జైలుకు పంపుతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నిషేధానికి ప్రధాన కారణం దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం..

దేశంలో యుద్ధ వాతావరణం నెలకొనడం, నగరంలో భద్రతా చర్యలు కొనసాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బాణాసంచా శబ్దాలు పేలుళ్లుగా అన్వయించుకునే ప్రమాదం ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొనే అవకాశం ఉంది. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించవచ్చు. అంతేకాకుండా, బాణాసంచా శబ్దాలు భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తాయి. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో, బాణాసంచా కాల్చడం వల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్పందించడం కష్టమవుతుంది.

**– హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హైదరాబాద్**

సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లీ (నం.IX) సెక్షన్ 67 (సి) కింద ఆయనకు అప్పగించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ చట్టం ప్రకారం ప్రజల భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటే బాణాసంచాపై నిషేధం విధించే అధికారం పోలీసులకు ఉంటుంది. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నిషేధాజ్ఞలు తదుపరి ఆదేశాల వరకు కొనసాగుతాయని తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

## పహల్గాంలో మరణించిన వారికి నివాళులు

హైదరాబాద్ :మే 20బీ( వాయిస్ టూ డే): మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన భారత సైన్యానికి మద్దతుగా శనివారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ దుశ్చర్యను నిరసిస్తూ అంబర్ పేట లోని జ్యోతిబా పూలే విగ్రహం నుండి శ్రీరమణ చౌరస్తా లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసినందుకు భారత సైన్యానికి సంఘీభావ ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ..ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతో పోరాటం చేస్తున్న భారత సైన్యానికి మరింత ఆత్మస్థైర్యాన్ని అందించాలన్నారు. భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు భారత ప్రజలు అండగా నిలుస్తారని పేర్కొన్నారు. భారత ప్రధాని చేపట్టిన సింధూర్ ఆపరేషన్ కు యావత్ భారత్ ప్రజలు అండగా నిలుస్తారని చెప్పారు. పాకిస్తాన్ కి గుణపాఠం చెప్పాలని, యువతను పెడదోవ పట్టిస్తున్న పాకిస్తాన్ కు బుద్ధి మారే వరకు ఈ ఆపరేషన్ కొనసాగాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫిరోజ్ ఖాన్, ముజాహిద్ ఖాన్, సీనియర్ నాయకులు ఆర్. లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ సెక్రెటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, పి. నారాయణస్వామి, హరినాథ్ రెడ్డి, అఫ్సర్, యూసఫ్, జిహెచ్ఎంసి మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు, పులి జగన్, గరిగంటి రమేష్, మోత రోహిత్, , సత్తిబాబు, రామ్మోహన్, రాజేశ్వరరావు, ఠాగూర్ హరి తిలక్సింగ్, కోటం అనిల్, ప్రభాకర్, జమీర్, ఫరీద్, లక్ష్మణ్, మహమ్మద్, విజిత రెడ్డి, కవిత, శ్రీనివాస్ రెడ్డి, షేక్ సమద్, యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ సర్ఫరాజ్, అయాన్, మన్మోహన్, వంశీ, బబ్లు తదితరులు పాల్గొన్నారు.







## 17వ హైదరాబాద్ జ్యువెలరీ పెర్ల్ & జెమ్ ఫెయిర్ 2025 ప్రారంభం

### దక్షిణ భారతదేశంలో ఆభరణాల విప్లవం!

కొత్త తరం బ్రాండ్లు, నైపుణ్యం కలిగిన ఆభరణ తయారీదారులు, భవిష్యత్ ఆధారిత వాణిజ్య కార్యక్రమాలను ఒకే చోట సమన్వయం చేస్తూ రూపొందిన వేదిక.మూడు రోజుల ఆభరణాల పండుగకు భారతదేశం నలుమూలల నుంచే కాకుండా, ఇతర దేశాల నుంచి కూడా 8 వేల మందికి పైగా వ్యాపారులు వస్తున్నారు. ఇక్కడ ఆభరణాల గురించి తెలుసుకునే సమావేశాలు జరుగుతాయి. అలాగే, బాగా పనిచేసిన వారికి బహుమతులు ప్రదానం చేస్తారు. ఇందులో జ్యువెలరీ కాన్ఫరెన్సులు, ప్రతిష్ఠాత్మక అవార్డుల ప్రదానోత్సవం, పవర్ ఆఫ్ యంగ్, లెజెండ్స్ ఆఫ్ సౌత్, జ్యువెలరీ పర్చేస్ మేనేజర్స్ కనెక్ట్, కాఫీ విత్ డాక్టర్ చేతన్ మరియు బిజినెస్ మ్యాచ్ మేకింగ్ వంటి కార్యక్రమాలు ఉంటాయి.220ం మంది ఎగ్జిబిటర్లు మరియు 450ం బ్రాండ్ల బంగారు, వజ్రాల, వెండి, ముత్యాలు మరియు రత్నాల ఆభరణాల కలెక్షన్లను ప్రదర్శిస్తారు.3 రోజుల ఈ కార్యక్రమంలో ప్రత్యేకమైన జవేరి బజార్ పెవిలియన్, ప్యానెల్ చర్చలు మరియు అవార్డుల ప్రదానోత్సవం ఉంటాయి.దీపావళికి ముందు పెళ్లిళ్ల మరియు పండుగల సీజన్ కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు.




## మానసిక సమస్యల నివారణలో సైకాలజిస్ట్‌ల పాత్ర ఎంతో కీలకం

మానసిక ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం చాల అవసరమని ఎంతో ముఖ్యమని తెలంగాణా మీడియా అకాడమి చైర్మన్, %ఖ%. శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. రోజు తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ హొటల్ కత్రియ లో నిర్వహించిన " సంఘ 8వ వార్షికోత్సవ ప్రారంభ కార్య క్రమం లో లోముఖ్య అతిధి గా ప్రసంగిస్తూ తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ నేటికి ఎనిమిద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం హర్షించదగ్గ పరిణామమని., పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో మార్పు తీసుకు రావాల్సిన అవసరముందని, ఇందుకు గాను పాఠశాల లో సైకాలజిస్ట్ ల నియామకానికి కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళ ల పై జరుగుతున్న అకృత్యాలు హత్యలు, ఆత్మ హత్యలు చూస్తున్నమని, వ్యక్తుల్లో విపరీత ధోరణులు పొగొట్టడానికి సైకాలజిస్ట్ ల అవసరం ఎంతైఅన వుందని అన్నారు.

## మౌలిక వసతుల కోసం కోలన్ హనుమంత్ రెడ్డిని కలిసిన డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు

### సానుకూలంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మే 10(వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కార్యాలయంలో గండిమైసమ్మ మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న డబల్ బెడ్ రూమ్స్ వాసులు మౌలిక సదుపాయాల కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించగా...సానుకూలంగా స్పంధించి వారి ఇబ్బందుల పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగింది... ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్స్ వాసులు హనుమంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు.

## ఘనంగా - వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్‌లో మాతృ దినోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్ మే 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాతృ దినోత్సవ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ ప్రెసిడెంట్ సామ్రాజ్యలక్ష్మి (రాధా) ఆధ్వర్యంలో నిర్వహించిన మాతృ దినోత్సవ సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి అనంతరం దీప ప్రజ్వలనను వెలిగించి హన్మంతన్న మాట్లాడుతూ "కనులు తెరిచిన క్షణం నుంచి.. బంధం కోసం బాధ్యత కోసం.. కుటుంబం కోసం.. అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్తు గురించి, తన ఇంటిని నందనవనం చేసే అమ్మకు... పాదాభివందనం !! అని తెలిపారు . ఈ కార్యక్రమంలో న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి మరియు పాల్గొన్నారు.




# యాజమాన్యం 7గురు కార్మికులను తక్షణమే విధుల్లో కి తీసుకోవాలి

## టిపిసిసి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి




కూకట్ పల్లిబీ మే 10(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం లో ప్రశాంత్ నగర్ లో టాడ్ ఏరోస్పేస్ పాస్టనర్స్ కంపెనీ లో 7మంది ఐఎన్టీయుసీ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసినందుకు వారిపై యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరించి 5గురిలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేసినందుకు కంపెనీ ముందు బైఠాయించి గత 25 రోజులుగా 7మంది కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విషయం తెలిసి టిపిసిసి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి మరియు కార్మిక నాయకులు సప్పిడి భాస్కర్, కాస నర్సింహా యాదవ్, 7మంది కార్మికులు పి. కుమార్, ఎండీ రహీమ్, పి. భాస్కర్ రావు, బాబురావు, గణేశ్వర్ రావు, సత్యనారాయణ రెడ్డి, వినేష్ గౌడ్, తరపున రిలే నిరాహార దీక్ష లో పాల్గొని టి పి సి సి లేబర్ సెల్ మరియు ఐఎన్టీయుసీ తరపున వారి తరపున మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా కాందాడి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతు యూనియన్ ఏర్పాటు చేసినందుకు ఏడు మంది కార్మికులపై యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరించడమే కాకుండ వారిని పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే ఏడు మంది కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి విధుల్లో కి తీసుకోవాలని, లేని పక్షంలో కంపెనీ ముందు టి పి సి సి లేబర్ సెల్ మరియు ఆధ్వర్యంలో ఆందోళనలు పెద్ద ఎత్తునా నిర్వహిస్తామని ఐఎన్టీయుసీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ నయీమ్, పాషా, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు బానిసగా మారిన వైద్యురాలు

### ఆర్డర్ చేసిన డ్రగ్స్ తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం..

### రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన..



శేరిలింగంపల్లి,మే 10(వాయిస్ టుడే): బాధ్యతాయుతమైన డాక్టర్ వృత్తిలో ఉండి వైద్య వృత్తికే కళంకం తెచ్చేలా ఓ లేడి డాక్టర్ డ్రగ్స్ కు బానిసై కటకటాల పాలయ్యింది. ఈ ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే..డాక్టర్ చిగురుపాటి నమ్రత(34) నగరం లోని ఓ ప్రముఖ హాస్పిటల్ లో డాక్టర్ గా పని చేస్తున్నది. కాగా ఆమె గత కొన్నేళ్లుగా డ్రగ్స్ కు బానిస అయ్యింది. ఈ క్రమంలో ముంబైకి చెందిన వంశ్ ధక్కర్ కు 5 లక్షల రూపాయల కొకైన్ ను వాట్సప్ లో ఆర్డర్ చేసి ఆ డబ్బును ఆన్లైన్ లో పంపింది. ఈ క్రమంలో వంశీ ధక్కర్ బాలకృష్ణ రా%శీ%ప్యార్ రామ్(38) అనే వ్యక్తి ద్వారా నగరానికి డ్రగ్స్ ను పంపించాడు. రాయదుర్గం లో లేడీ డాక్టర్ కు డ్రగ్స్ అందజేస్తుండగా పక్కా సమాచారం తో రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టు బడ్డ వారి వద్ద నుండి 5 లక్షల రూపాయల విలువైన 53 గ్రాముల కొకైన్ డ్రగ్స్, పదివేల నగదు,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కాగా డాక్టర్ గా పనిచేస్తున్న నమ్రత డ్రగ్స్ కు బానిసగా మారి ఇప్పటివరకు 70 లక్షల రూపాయల వరకు డ్రగ్స్ కోసం ఖర్చు చేసినట్లు పోలీసుల గుర్తించారు. రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసులమంటూ వ్యాపారస్తులను బెదిరిస్తూ దోపిడీలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు ..

### నలుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్న మియాపూర్ పోలీసులు..

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన మియాపూర్ ఏసిపి శ్రీనివాస్..



శేరిలింగంపల్లి, మే 10(వాయిస్ టుడే): వ్యాపారస్తులను బెదిరిస్తూ దోపిడీలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ వెల్లడించారు..నవంబర్ 28, 2024న బొల్లారంలోని ఐటీసీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి సిగరెట్లు ప్యాక్ చేసుకొని ఓ వ్యక్తి తన ద్విచక్ర వాహనం పై వెళు తుండగా తెల్లాపూర్ గవర్నమెంట్ స్కూల్ వద్ద ఇద్దరు వ్యక్తులు అతన్ని అడ్డగించి తాము పోలీసులమని చెప్పి అతని వద్ద మత్తు పదార్థాలు ఉన్నాయని బెదిరించి సిగరెట్ల సంచులను,బైక్ తాళాలను లాక్కొని పారిపోయారు. ఈ విషయమై బాధితుని పిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టి నలుగురు నిందితులు గయిని శ్రీకాంత్ (36),చింతకుంట శ్రీకాంత్ అలియాస్ నరసింహులు(41),షేక్ ఇమ్రాన్ ఖాన్(32),వాసం శ్రీకాంత్ (32)లను అరెస్ట్ చేశారు,వీరిలో గయిని శ్రీకాంత్ జైలు వార్డెన్‌గా,చింతకుంట శ్రీకాంత్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు.మిగిలిన ఇద్దరిలో షేక్ ఇమ్రాన్ ఖాన్ డెలివరీ బాయ్‌గా,వాసం శ్రీకాంత్ పెయింటర్‌గా పనిచేస్తున్నారు.ఈ ముఠా సైబరాబాద్ ,హైదరాబాద్ కమీషనరేట్ల పరిధిలో పలు దోపీడీలకు పాల్పడినట్లు గుర్తించామని ఏసిపి వివరించారు.




## నూతన సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-భువనగిరి,పట్టణ నూతన సిఐగా,నియమితులైన రమేష్ ని,భువనగిరి పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ లీడర్లు సయ్యద్ ఆమెర్, ఉదయగిరి ఆకాష్,34వ వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఎండీ అంజద్,సీనియర్ నాయకులు జిట్టా రాములు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ కి సహకరించాలన్నారు. అదే విధంగా భువనగిరి పట్టణం లో శాంతి భద్రతలను కాపాడాలని అన్నారు. అలాగే సీఐ రమేష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ ల నాయకులు, పట్టణ ప్రజలు శాంతి భద్రత ల విషయం లో సహకరించాలని ఆయన కోరినట్లు వారు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ , ఏమ్మెల్యే మాధవరం క్రిష్ణ రావు

కుత్బుల్లాపూర్ మే 10(వాయిస్ టుడే): ఇటీవల తన కాలుకు గాయమై చికిత్స పొందుతూన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ , కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు . ఈ సందర్భంగా వారి రోజువారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు.







# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**రెండు గ్రామాల్లో శంకుస్థాపనలు చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 10: గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు గ్రామాల్లో ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం గుండన్నపల్లిలో 8 లక్షల రూపాయల నిధులతో సిసి రహదారి శంకుస్థాపన చేశారు. అలాగే స్తంభం పల్లి గ్రామంలో ఎండోమెంట్ ఆద్వర్యం లో నిర్మించబోయే సుగ్రీవ ఆలయ నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి సంబంధిత మంత్రితో మాట్లాడి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తానని అన్నారు. అనంతరం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో అంద వ్యక్తి కన్నం ప్రభాకర్ జీవనోపాధి కోసం 50000 చెక్కులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ప్రతి వాడకు సిసి రహదారి నిర్మాణమే లక్ష్యంగా మండలంలో అనేక గ్రామాల్లో మూడు కోట్ల 10 లక్షల తో. సిసి రహదారులు మంజూరు చేశామని అలాగే కొండపోచమ్మ ఆలయనికి దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి రాగానే 50 లక్షల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టామని తెలిపారు అలాగే మండల కేంద్రంలోని మాడల్ స్కూలుకు గత ప్రభుత్వం తట్టెడు మట్టి కూడా పోయలేదని బోయిన్పల్లి కోదురుపాక వెళ్లే డబుల్ రోడ్డు నుండి మోడల్ స్కూల్ వరకు 25 లక్షల తోటి సీసీ రోడ్డు రహదారి నిర్మాణం చేశామని గుర్తు చేశారు. సి ఆర్ ఆర్ గ్రాంట్ %ాజ. ా%. సబ్ ప్లాన్ ద్వారా బోయిని పల్లి మండలానికి ఒక కోటి 60 లక్షలు మంజూరు శేషామని ఈ నిధులతో మండలంలోని 23 గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం త్వరలో చేపడతామని తెలిపారు గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు అక్కడ ఉన్న చిన్నారులను ఆప్యాయంగా పలకరించి దగ్గరికి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ.అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, సేస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ మాజీ ఎంపిటిసి అక్కనపల్లి ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్. మండల కాంగ్రెస్ నాయకులు సంబలక్ష్మి రాజం. ఏనుగుల కనకయ్య ,మమ్మద్, కొప్పుల నగేష్.రాజేష్. రాదా అంజయ్య,ప్రవీణ్ ,గోపాల్. సువిన్. కైలాసం, మెరుపుల మహేష్. మధు లక్ష్మణ్. నాగుల వంశీ ,రాజు. స్వామి. అజయ్.రమేష్. వెంకటేష్. మైపాల్ రెడ్డి. పిట్టల రమేష్. నల్లమోహన్. రఫీ ఖాన్.మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## జిల్లాలో పలు ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

**సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని పోలీసులు,ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలి.**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



వాయిస్ టుడే ప్రతినిధి. మే 10బీ భారతదేశ వ్యాప్తంగాగా నెలకొన్న యుద్ధ వాతావరణ నేపథ్యంలో జిల్లాలో నిఘా పెంచడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. శనివారం రోజున జిల్లాలోని వేములవాడ దేవస్థానం , నాంపెల్లి గుడి,మిడ్ మ్యానేర్ డ్యామ్ తో పాటుగా సిరిసిల్ల,వేములవాడ బస్టాండ్ లలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ టీమ్ తో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రత్యేక బలగాలతో తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని బస్టాండ్లు,దేవస్థాన ప్రాంతాల్లో, ప్రజలు ఎక్కువగా గుమికూడే,పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి,ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడిన వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలి.ప్రజల సహకారం వల్లే సమాజాన్ని మరింత భద్రమైనదిగా తీర్చిదిద్దగలమన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని,అనాధారిత సమాచారాన్ని సోషల్ మీడియా గ్రూప్ లలో ఫర్వార్డ్ చేయవద్దని, పోలీసులు,ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలన్నారు.

## ఉపాధిహామీ కూలీ మృతి



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు రాములు అనే ఉపాధి హామీ కూలి గుండె పోటుతో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.వారి వివరాల ప్రకారం మృతుడు రాములు ఈ నెల 8న ఉదయం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పథకం పనికి వెళ్ళాడు.అక్కడే పని చేస్తుండగా సుమారు 9గంటల సమయంలో గుండెలో నొప్పి రావడంతో పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ సూచన మేరకు కుటుంబ సభ్యులు రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు.అతని పరిస్థితి విషమంగా ఉండడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని సూచించగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ సైతం వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదర బాద్ గాంధీ ఆసుపత్రి కి తరలించారు.కాగా శనివారం అనగా ఈ రోజు ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు.కాగా మృతుడు కుటుంబం పేద కుటుంబం కావున కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## 3 రోజులలో మస్తానీకుంటకు నీరు విడుదల

**మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల**

ఖమ్మం , మే -10 ( వాయిస్ టుడే ) మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మూడు రోజులలో మస్తానీ కుంటకు నీరు విడుదల చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కేనాల్, బావోజితండా వద్ద గల రేగులకుంట చెరువు సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామని తెలిపారు. రేగుల కుంట చెరువు నుండి నీరు సర్ ప్లస్ అయి నల్లకుంట చెరువు, మల్లెపల్లికు చేరుకుంటున్నాయని అన్నారు. 3 రోజుల వ్యవధిలో మస్తానీకుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. తక్కువ ఖర్చుతో అధికంగా ఆయకట్టు సాగు పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ తో 2400 పైగా ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. కొత్త పనులను చేపట్టి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైప్ లైన్ వేయడం పూర్తిచేస్తున్నట్లు, రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద సాగు నీరు సరఫరా చేస్తామని మంత్రి అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, డిఇ ఝాన్సీ, ఏడిఏ వెంకటేశ్వర రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బ పై అవగాహన కార్యక్రమం చేపట్టిన హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి..

జమ్మికుంట మే 10 (వాయిస్ టుడే): శనివారం రోజున నాగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం చెరువు వద్ద పనులు చేసిన ఉపాధి హామీ కూలీలకు నాగంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, వడదెబ్బ పై ఆరోగ్య అవగహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఉపాధి హామీ కూలీలకు మరియు వ్యవసాయ కూలీలకు వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించి చెప్పారు. వడదెబ్బ నివారణకై ప్రజలు, వివిధ రకాల పనులు చేసే కూలీలు, ప్రయాణికులు అందరూ రోజుకి 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మ రసం మరియు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, లేత వర్ణం తెలికైనా తెల్లని కాటన్ దుస్తువులు ధరించాలని, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు మరియు సాయంత్రం 5 గంటల తర్వాత ఎండ లేని సమయం లో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలని, మాంసం, మందు, మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎండ వేడిమికి డి హై డ్రేషన్ కాకుండా ఉండడానికి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలందరికి ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం తిరుమల, ఆశా కార్యకర్త సరిత, మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## సైనికులకు సంఘీభావం - హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ

హుజురాబాద్ మే10 (వాయిస్ టుడే): భారత సైనికులకు సంఘీభావంగా హుజురాబాద్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో స్థానిక హై స్కూల్ క్రీడా మైదానం నుండిపలు వీధుల గుండా జాతీయ జెండాలను చేత భూని ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై , జై జవాన్, అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ చౌరస్తా కు చేరుకొని మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దాయదీ దేశానికి వనుకు పుట్టేలా కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి గర్వకారణం అన్నారు. ఈ పరిస్థితుల్లో దేశంలో భారతీయులు అందరు ఒక్కటై భారత ఆర్మీ కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్,సెక్రటరీబోడిగ తిరుపతి, బండ శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, గుడ్డేలుగుల సమ్మయ్య,వేముల రవికుమార్, భూసారపు శంకర్, ఎండి యూసుఫ్, ఎండి సంజు, నిమ్మటూరి సాయి కృష్ణ, మాటూరి రాజేష్, కాయ కంటి రాజేష్, సబ్బని విక్రం, కోచ్ మోటపోతుల విక్రం, వినయ్, విపుల్, రాజ్ కుమార్, వంశీ, రాజ్ కుమార్ తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సీనియర్ రిపోర్టర్ వేణు జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 10: బోయినపల్లి మండల సీనియర్ రిపోర్టర్ నల్లగొండ వేణు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని కోరుకున్నట్లు తెలిపారు. రిపోర్టర్లకు తమ వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. వేణు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మల్లు భట్టి విక్రమార్క దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



మధిర , మే 10 ( వాయిస్ టుడే ): మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలి మల్లు నందిని విక్రమార్క వివాహ వార్షికోత్సవ సందర్భంగా మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి ఘనంగా సంబరాలు నిర్వహించారు మరియు మల్లు భట్టి విక్రమార్క, నందిని విక్రమార్క వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ షన్ను నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి, బాహటం వనజ, పట్టణ కాంగ్రెస్ నాయకులు బిట్రా ఉద్దండయ్య, మోదుగు బాబు, బండారు నరసింహారావు, కోట నాగరాజు, మైలవరపు చక్రి, ఎర్రగుంట రమేష్, గౌసుద్దీన్, మాగం ప్రసాద్ ఎర్రగుంట రమేష్, దోర్నాల సునీల్, జమీల్ పాషా, ఎండి రహీం కర్నాటి శ్రీను, ఓబుల్ లక్ష్మారెడ్డి, దూదేకుల జానీ బాహటం శ్రీనివాసరాజు మొదలగు వారు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.**

**ప్రభుత్వ ఫలాలను ప్రతి పేదవాడికి అందేలా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే10: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో సుమారు 37.64 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33 కె.వివిద్యుత్ ఉప కేంద్రాల శంకుస్థాపన అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం జిల్లా అధికారులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి ,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐ టిడిఏ పి ఓ రాహుల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు కమలాపురం సబ్ అంకంపాలెం లో 130 కె వి సబ్ స్టేషన్ కూడా మంజూరు చేస్తే అశ్వరావుపేట నియోజకవర్గంలో విద్యుత్ కు ఎటువంటి అంతరాయం ఉండదని విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అనువైన స్థలం కూడా ఉన్నదని అధికారులు వివరించారు దానికి గాను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పందించి వెంటనే సబ్ స్టేషన్ల ఏర్పాటు అశ్వరావుపేట నియోజకవర్గం లో డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎండీని ఆదేశించారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన గిరిజనులు అధికంగా నివసించే ఈ అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని దానిని అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి తీసుకు వెళ్ళగలిగితే ప్రభుత్వం విజయం సాధించినట్టే అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లే బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎటువంటి మొహమాటలు లేకుండా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడున్నర కోట్ల మంది ప్రజలకు హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిందని వాళ్ల నమ్మకాన్ని వాళ్ళ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. ఉద్యోగస్తుల సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆలోచనలో ఉందని, ఉద్యోగస్తుల సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. అధికారుల భాగస్వామ్యంతోనే పాలన ప్రజలకు అందించాలని, ప్రజలకు అందించ లేనప్పుడు ప్రజాస్వామ్యానికి అర్థం లేకుండా పోతుంది కాబట్టి బలమైన ప్రజాస్వామ్య రాష్ట్రంగా బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా దేశంలోనే రైజింగ్ తెలంగాణ రాష్ట్రంగా తెలంగాణ మోడల్ గా ఈరోజు దేశం మన వైపు చూస్తున్న క్రమంలో ప్రభుత్వంతో పాటు అధికారుల కు కూడా విజయాలలో భాగస్వామ్యం ఉంటుందన్నారు.

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు అయింది కానీ ఇంకా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం యొక్క ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే పూర్తి దిశలోకి రాలేదని, రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఆలోచనను సామాన్య ప్రజలకు,గిరిజన ప్రాంతాల అభివృద్ధి చేయడానికి అధికారులు దృష్టి సారించాలన్నారు. ఇరిగేషన్ సంబంధించి ఏవైతే గతంలో డ్యామేజ్ అయిన ట్యాంకులు నూతనంగా మంజూరైన పనులు ఈ సీజన్లో పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో గిరిజన ప్రాంతంలో వైద్య సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఐటిడిఏ మూడు శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సన్న బియ్యం పథకం అమలులో భాగంగా అర్హులైన వాళ్లకి ఇప్పటికే సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని ఇంకా మిగిలిన వారిని కూడా గుర్తించి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ప్రత్యేక ఆలోచనతో రూపొందించిన రాజీవ్ యువ వికాసం లో భాగంగా నియోజకవర్గానికి 4500 మందికి ఒక్కొక్కరికి 5 లక్షలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రులు మరియు శాసనసభ్యులు పూర్తి సహకారం అందిస్తారని, ప్రభుత్వ ఆలోచనలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లే ప్రధానమైన పాత్ర అధికారులు బాధ్యతాయుతమైన ఉద్యోగస్తులపైనే ఉందని మంత్రి తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి కొరకు అధికారులు స్థానిక శాసనసభ్యుల సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## నగర సమస్యల పరిష్కారానికి 14న ఆందోళన: ఎస్.కె. జానిమియా

ఖమ్మం, మే 10 ( వాయిస్ టుడే): ఖమ్మం నగర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించనున్నట్లు సిపిఐ –ఖమ్మం నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా తెలిపారు. సిపిఐ నగర స్థాయి జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో పోటు కళావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జానిమియా మాట్లాడుతూ నగరంలో పలు సమస్యలు పరిష్కారానికి –నోచుకోవడం లేదని ఆయన అన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగాల్సి ఉందన్నారు. పట్టణ పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు పేదల దరి చేరడం లేదన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో –భాగంగా పట్టణంలో అర్హులైన పేదలకు మంజూరు చేయాలని జానిమియా డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగ సంక్షోభం కారణంగా గ్రామీణ పేదలు పట్టణాలకు వలస వచ్చి వివిధ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, –నివాస స్థలాలు లేని వారికి నివాస స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. రాజీవ్ యువ వికాసం లో భాగంగా బ్యాంకు లావాదేవీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిమాండ్ల సాధనకు వివిధ –దశల్లో ఆందోళనలు నిర్వహించనున్నామని ఇందులో భాగంగా ఈనెల 14న ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళనలు –నిర్వహిస్తామని జానిమియా తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆందోళన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర కార్పొరేటర్ బిజి క్లైమెంట్, కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, –నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, నూనె శశి ధర్, నానబాల రామకృష్ణ, తాటి నిర్మల, ఎస్ఐ సైదా, పి. మోహన్రావు పాల్గొన్నారు.



## నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్

కాజీపేట, వాయిస్ టుడే: ఒక విద్యార్థి తన బ్యాగును ఆటోలో మరచిపోగా నిజాయితీ కలిగిన ఒక ఆటోడ్రైవర్ బ్యాగును తిరిగి విద్యార్థికి అందించి తన మానవత్వం చాటుకున్నాడు. కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రామారావు తెలిపిన ప్రకారం ములుగు జిల్లా పస్రా కు చెందిన శ్రీరామ్ అనే విద్యార్థి శనివారం జరిగిన ఒక ఎంట్రన్స్ పరీక్షకు ఫాతిమానగర్ లోని ఒక పాఠశాలలో పరీక్షకు హాజరై తిరిగి పస్రా కు వెళ్లడానికి ఫాతిమానగర్ లో ఆటో నెంబర్ %ఝా 03ఖదీ%8318 ఆటో ఎక్కి హనుమకొండ కొత్త బస్టాండు లో దిగాడు. ఆ సమయంలో శ్రీరామ్ తన బ్యాగును ఆటోలో మరిచిపోగా ఆటో డ్రైవర్ బేడిగా జగదీశ్వర్ అట్టి బ్యాగు నిజాయితీ గా ఫాతిమా నగర్ అడ్డా దగ్గర డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ భూక్య గణేష్ అందించగా బ్యాగులో ఉన్న వివరాలు చూసి బ్యాగు పోగొట్టుకున్న శ్రీరామ్ కు కాల్ చేసి పిలిపించి బ్యాగు మరియు అందులో ఉన్న 2000 రూపాయల నగదు కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ రావెళ్ల రామారావు చేతుల మీదుగా విద్యార్థికి శ్రీరామ్ అప్పగించారు. ఆటోడ్రైవర్ కు కృతజ్ఞతలు తెలిపాడు. ఆటో డ్రైవర్ జగదీశ్వర్, కానిస్టేబుల్ గణేష్ ను ఎస్ఐ రామారావు అభినందించినారు.




## ఒపెన్ జిమ్ పరికరాలు చోరీ

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని ఇటీవల పోలీస్ స్టేషన్ కు సమీపంలో ఎస్సారెస్పీ కాలువను ఆనుకొని ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ లో పరికరాలు దొంగతనానికి గురయ్యాయి అని వాటిని వెతికి పెట్టాలని కోరుతూ రాయికల్ పోలీస్ స్టేషన్ లో వాకర్స్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ మ్యకల రమేష్,మరంపల్లి సాయికుమార్, మోసారపు సంతోష్,దాసరి గంగాధర్, గుర్రాల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీయాస్ బ్యూటీ అకాడమీలో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్



చేవెళ్ల..మే 10(వాయిస్ టుడే): శ్రీయాస్ బ్యూటీ అకాడమీ, బోయిన్‌పల్లి బ్రాంచ్ లో ఈ నెల12,13,14తేదీలలో ఉచిత బ్యూటీషియన్ ట్రైనింగ్ వర్క్‌షాప్ కార్యక్రమం ఉంటుందని అకాడమీ సీఈఓ శ్రీలత గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలత గౌడ్ మాట్లాడుతూ సమయం ఉదయం గం. 11 నుంచి మధ్యాహ్నం గం. 2 వరకు వర్క్ షాప్ ఉంటుందని, ట్రైనింగ్ తీసుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు 3 నెలల ఇంటర్న్‌షిప్ మణికొండ, సుచిత్రా, కొంపల్లి, బోయిన్‌పల్లి బ్రాంచ్‌లలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. చివరి నమోదు మే 11 వ తేదీ వరకు అని తెలియజేశారు. స్థలాలు పరిమితంగా ఉన్నాయని, ఇప్పుడే రిజిస్టర్ చేసుకోండని శ్రీలత గౌడ్ పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నెంబర్ ను (9989610703) సంప్రదించాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా మున్నూరు కాపుల అన్నదానము



హుజూర్నగర్, మే 10(వాయిస్ టుడే ప్రతినిధి): మట్టపల్లి లో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో రేపు 11వ తారీఖు జరిగే స్వామి వారి కళ్యాణానికి, రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణాన్ని కనులారా తిలకించి ,స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు సంఘం నిత్య అన్నదాన సత్రంలో పదివేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని భక్తులందరూ అన్న ప్రసాదాన్ని స్వీకరించవలసిందిగా చైర్మన్ తోట వెంకయ్య నాయుడు, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు,పాలేటి రామారావు, ఆవుల రామారావు,జిల్లేపల్లి వెంకటేశ్వర్లు , నాగేశ్వరరావు రామ్ శెట్టి విజయ మాధవి, బజ్జూర్ విజయ, రామిశెట్టి అప్పారావు, పాడి కాశయ్య, ఏనుగుల వీరాంజనేయులు , కోలా నాగేశ్వరరావు, తదితరులు భక్తులను కోరారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### డిఎంహెచ్ ఓ డాక్టర్ కోటాచలం



కోదాడ/మునగాల, మే 9, (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ వైద్యశాల నందు ప్రజలకు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్థానిక వైద్యశాల సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటా చలం అన్నారు, శు క్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పిహెచ్సిలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై నిర్వహించు రికార్డులను రిజిస్టర్లను తనిఖీ చేశారు .విధుల నిర్వహణ సమయపాలన మొదలైన విషయాలపై ఆరా తీశారు. ఎన్సీడీ కి సంబంధించిన రికార్డ్స్ రిపోర్ట్స్ ఎన్సీడీ నిర్వహణ పైన ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగినది, ఎన్సీడీ నిర్వహణలో మందుల విషయంలో ఆలసత్వం చేయకుండా వెంటనే అందేలా చూడాలని హెచ్చరించారు . అవే కాకుండా ఆస్పత్రి లో సాధారణ కాన్పులు నిర్వహించుటకు ప్రోత్సహించాలని తగిన సలహాలు సూచనలు గర్భిణీ స్త్రీలకు అందించాలని వైద్యాధికారులను సూపర్వైజర్లకు సూచించడం జరిగింది. అదేవిధంగా ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ జనరేట్ చేయాలని, సకాలంలో ఆన్లైన్ డేటాఅప్లోడ్చేయాలనిసూచించారు, ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

### – పాల్గొన్న నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రం లో మార్కండేయ స్వామి ఆలయ 67వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, రాపెల్లి దేవాంతం, వనం రమేష్, వనం ఎల్లయ్య, మ్యాన వేణు , దోమల భాస్కర్, రాపెల్లి అంబదాస్ , దేవదాస్, ఆడెపు భగవాన్, మేగీ కృష్ణ, దేవరాజు, చిరంజీవి, వనం శ్రీధర్, బోడ శీను, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ రఘురామిరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే10: కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు నతనడక నడుస్తున్నాయని త్వరగా పూర్తి చేయాలని పనుల్లో నాణ్యత పాటించాలని ప్రజలకి , రైల్వే ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా రైల్వే స్టేషన్ లో అన్ని రకాల సౌకర్యాలతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. కరోనాలో రద్దు చేసినటువంటి రైళ్లు అన్నింటిని తక్షణం పునరుద్ధరణ చేయాలని కోవూరు రైల్వే లైన్ పనులు, డోర్నకల్ టు కొత్తగూడెం వరకు నడుస్తున్న డబ్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, కొత్తగూడెం రైల్వే స్టేషన్లో మూడవ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని, కాకతీయ ట్రైన్ మణుగూరు వరకు పొడిగించి నడిపించాలని, కొత్తగూడెం నుండి తిరుపతికి , శిరిడీకిప్రత్యేక రైలు నడపాలని, తదితర రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి ఆర్ యు సి సి మెంబర్ వైస్ శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, ఐఎన్టీయూసీ నాయకులు రజాక్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయ్, హైమావతి, కేకే శ్రీనివాస్, రావి రాంబాబు, తలువు అనిల్, జయప్రకాష్, బాల ప్రసాద్, సాయి, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ నాయకులు తైతాలు పాల్గొన్నారు

## మైనర్లు వాహనాలు నడపటం చట్టరీత్యా నేరం

### హుజూర్నగర్ సిఐ చరమంద రాజు



హుజూర్నగర్ మే 10 (వాయిస్ టుడే ప్రతినిధి): శనివారం హుజూర్నగర్ సర్కిల్ కార్యాలయంలో సీఐ జి చరమంద రాజు ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్ స్టేషన్లో మైనర్లు వాహనాలు నడిపి దొరకగా వారి పేరెంట్స్ అందరిని హుజూర్నగర్ సర్కిల్ ఆఫీస్ కు తీసుకువచ్చి వారందరికీ సీఐ జీ చరమంద రాజు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది, తరువాత అట్టి వాహనాలపై చట్ట ప్రకారం ఫైన్ విధించడం జరిగింది, 18 సంవత్సరాల లోపు గల మైనర్లు ఎవరు కూడా వాహనాలు నడపవరాదని, ఎవరైనా నడిపినచో చట్ట ప్రకారం వారి పైన, వారి గార్డియన్స్ పైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించడం జరిగింది, మైనర్స్ వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు కారణమవుతున్నారని, అదేవిధంగా వారి నిండు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, ఆ విధంగా ఎవరు చేసుకోకూడదని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ , గరిడేపల్లి, నేరేడుచర్ల, మట్టంపల్లి, పాలకీడు ఎస్ఐలు మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.